సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 04, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# విద్యుత్ వినియోగదారులు ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలి

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : వినియోగదారులు తమ విద్యుత్ మీటర్‌కు మొబైల్ లింక్ చేసుకోవాలని ఏఈ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు ఏ సమయానికి కరెంటు వస్తుందో సమాచారాన్ని తెలియజేస్తుందని, అలాగే నెలవారి కరెంట్ బిల్లు ఎంత వచ్చిందో తెలుసుకోవడానికి బిల్లు కట్టిన వెంటనే మొబైల్‌కు మెసేజ్ వస్తుందని పేర్కొన్నారు. దీని కోసం http://tssouthernpower.com/updatemobilesenumber లింకు ద్వారా చేసుకోవచ్చని సూచించారు. లేదా విద్యుత్ నెల వారి బిల్లుకోసమై ఇంటి వద్దకు వచ్చినప్పుడు మీ మీటర్ సర్వీస్ నెంబరు, మే పేరు, సెల్ నెంబర్ వివరాలు తెలిపితే లింకు పంపిస్తామరని తెలిపారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రత్యేక అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క)






**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో**

సర్పంచుల స్థానంలో గ్రామ పంచాయితీలకు నియమించబడిన ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయితీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు లేకండా పూర్తి బాధ్యతతో పని చేయాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిత, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) కోరారు. శనివారం ఆమ పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు రాష్ట్ర పంచాయితీరాజ్ కమిషనర్ హనుమంతరావుతో కలిసి ములుగు జిల్లా నుండి హాజరయ్యారు. ఇకపై గ్రామపంచాయితీలను సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందని, ముఖ్యంగా రానున్న వేసవిలో తాగునీటికి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రత్యేక అధికారులు పని విషయంలో ఎక్కడ తగ్గొద్దని అన్నారు. ఈ నెల 7 నుంచి 15 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ డ్రైవ్ లో గ్రామంలో శానిటేషన్ తో పాటు, తాగునీరు, మౌళిక సదుపాయాలు, ఉపాధి హామీ తదితర కార్యక్రమాల పరిశీలన సమస్యలతో పాటు 15న గ్రామ ప్రజలు, మహిళా సంఘాలు, యువకులతో సమావేశం ఏర్పాటు చేసి సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగించాలని కోరారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాల బారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు. అలాగే మహిళా సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి ఆదాయం వచ్చే మార్గాలను గుర్తించి వారు అభివృద్ధి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమంలో బాగా పని చేసిన వారిని గుర్తించి జిల్లా కలెక్టర్ ద్వారా సన్మానించాలని అన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేయాలని చెప్పారు. గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో అందుబాటులో ఉండాలని ఆమె కోరారు. హైదరాబాద్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు ప్రత్యేక అధికారులకు వెంటనే ఒక రోజు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, గ్రామాలలో పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ప్రత్యేక అధికారులందరూ గ్రామ పంచాయితీ చట్టాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలని, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీటి కనెక్షన్ ఉన్నది లేనిది సర్వే చేసి తెలుసుకోవాలని, జిల్లా కలెక్టర్ సైతం గ్రామాలను సందర్శించినప్పుడు పారిశుద్ధ్యం, తాగునీటిపై దృష్టి సారించాలని చెప్పారు. గ్రామాలలో నర్సరీలతో పాటు, సెగ్రీగేషన్ షెడ్లు, ఇతర మౌళిక సదుపాయాలు సరిగా నిర్వహిస్తున్నది లేనిది చేసుకోవాలని, గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు గ్రామంలో వీటన్నింటిపై సమీక్షించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులతో పాటు, పనిచేసే చోట సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ నెల 7 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను చేపట్టాలని, వేసవిలో తాగునీటికి ఎక్కడ ఇబ్బంది కలగకుండా మొదటి ప్రాదాన్యత ఇవ్వాలని, రానున్న రెండు మూడు నెలలు గ్రామ పంచాయితీలపైనే ఎక్కువ దృష్టి సారించాలని, తాగునీటి వనరులన్నీ క్లోరినేషన్ చేయాలని తెలిపారు. ఎక్కడైనా పైప్ లైన్లకు చిన్న చిన్న రిపేర్లు ఉంటే వెంటనే చర్యలు చేపటాటలని ఆదేశించారు. ప్రతి ఇంటి ద్వారా చెత్త సేకరణతో పాటు, ప్రతి గ్రామ పంచాయితీని ప్లాస్టిక్ రహిత గ్రామ పంచాయితీగా చేసే విషయంపై చర్యలు తీసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థులు యూనిఫామ్స్ కుట్టించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి భాగస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన స్థానిక అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, శిక్షణ కార్యక్రమాలన్ని నిర్వహిస్తామని, ఈ నెల 7 నుండి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సి.ఈ.ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ కాళిందిని, మిషన్ భగీరథ ఎస్. ఈ . వెంకటేశ్వర్లు, పంచాయితీ రాజ్ ఎస్.ఈ. తిరుపతయ్య, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, పంచాయితీరాజ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్స్ సాధించిన గుట్ట గౌతమ్ హైస్కూల్ విద్యార్థి ఆకర్ష్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట గౌతమ్ హై స్కూల్ విద్యార్థి పెండెం ఆకర్ష్ 9వ తరగతి చదువుతున్నాడు. జనవరి నెల 27, 28, 29 తేదీలలో గోవాలో జరిగినటు వంటి టి నేషనల్ స్పోర్ట్స్, అండ్ గేమ్స్‌లలో తైక్వాండో, బాక్సింగ్, వాలీబాల్ ఈవెంట్‌లలో గోల్డ్ మెడల్ సాధించాడు. పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మిర్యాల దుర్గాప్రసాద్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ బృందం పిఈటి సురేందర్, జోసఫ్, యాకూబ్, రహీమా, ఉదయ్ విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

### ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి




**నల్లగొండ జిల్లా బ్యూరో**

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. శనివారం మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 44 మందిని జెఎఫ్‌సిఎం కోర్టు మెజిస్ట్రేట్ ఒక రోజు జైలు, రూ. 2000 వేల చొప్పున జరిమానా విధించడం జరిగింది. మిగిలిన 40 మంది వ్యక్తులకు గాను రూ. 34000 వేల జరిమానా విధించారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎవరైనా తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్ష తప్పదని తెలిపారు.

# మూడవ సారి మోడీ ప్రధాని

### బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మూడవ సారి మోడీ ప్రధాని అవుతాడాని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. శనివారం విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కెసిఆర్ కోమటిరెడ్డి ఇద్దరు తోడు దొంగలు అని అబద్దాలు ఆడటంలో దిట్టలు అని ఆయన అన్నారు. రాష్ట్రములో 14పార్లమెంట్ సీట్లు బీజేపీ పార్టీకి వస్తాయిని నల్గొండ పార్లమెంట్ బీజేపీ పార్టీ గెలుస్తుంది అని అయినా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అబద్రత బావములో ఉన్నారని బి.ఆర్.యస్ పార్టీ కనుమరుగయ్యే అవకాశం ఉందని భవిష్యత్ మొత్తం బీజేపీదే అని అన్నారు.




# క్యాన్సర్ పై అవగాహన సదస్సు

వివరాలు 8లో

# డిటియు రాష్ట్ర అధ్యక్షుడిగా లింగమల్లు యాదవ్



నాగారం, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఆవిర్భవించిన ఉపాధ్యాయ సంఘం ధర్మ టీచర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా నాగారం మండలం దేవరనేని కొత్తపల్లి గ్రామానికి చెందిన పాక లింగమల్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం తను నల్లగొండ జిల్లా పెద్ద అడిషర్లపల్లె మండలం మల్లపురం గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయ సమస్యలపై పోరాటంతో పాటు, సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వ్యక్తిని రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని పలువురు అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహనీయుల ఆశయాలతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి, విద్యను ప్రజా స్వామికరించడానికి తమ డిటియు సంఘం పని చేస్తుందని లింగమల్లు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా తనను రాష్ట్ర అధ్యక్షుడి గా ఎన్నుకున్నందుకు డిటియు సహచర బృందానికి కృతజతలు తెలిపారు.

# తాసిల్దార్‌కు వినతి....

### సింగం లక్ష్మీనారాయణ



కనగల్, మేజర్‌న్యూస్ ః బోయినపల్లి గ్రామానికి రేషన్ షాపులు మంజూరు చేయాలని కోరుతూ మండల తాసిల్దార్ జ్యోతికి శనివారం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. బోయినపల్లి గ్రామానికి చెందిన రేషన్ షాపు బుడుమాండ్లపల్లి గ్రామంలో నిర్వహించడంతో రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ తీసుకోవాల్సి వస్తుంది. దీంతో రవాణా చార్జీలు ఎక్కువ అవుతుండడంతో ఇక్కడి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి బోయినపల్లి గ్రామానికి ప్రత్యేకంగా రేషన్ షాపును మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ, కారం రామచంద్రం, సింగం వెంకటేశం, చిత్రం శ్రీను, నూనె సత్తయ్య, సింగం రవి, జెట్టి శంకర్, అంబటి శేఖర్, సింగం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### అతికం లక్ష్మీనారాయణ జరిపిన అవినీతి పై

# దేవాదాయ శాఖ విచారణ

భువనగిరిరూరల్ మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని నమాత్‌పల్లి గ్రామములోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని చైర్మన్ అతికం లక్ష్మీనారాయణ చేసిన అవినీతిపై అదే గ్రామానికి చెందిన గ్రామ నాయకులు సింగిల్‌విండో మాజీ వైస్ చైర్మన్ ఎల్లంల జంగయ్య యాదవ్ దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా శనివారం దేవాదాయ శాఖ అధికారులు వచ్చి గుడిలోనే దేవాదాచ శాఖ ఇన్‌స్పెక్టర్ సుమతి,ఎండోమెంట్ అధికారి నరేందర్‌రెడ్డి సమక్షంలోనే గర్భగుడిలోనే విచారణ జరిపినారు. ఈ సందర్బంగా అధికారులు మాటలాడుతు తాము జరిపిన విచారణను పై అధికారులకు నివేధిక పంపడం జరుగుతుందని తెల్పారు. ఈ కార్యక్రమములో గ్రామస్థులు కంబాలపల్లి బిక్షపతి యాదవ్,మట్ట శంకర్‌బాబు,బత్తిని నరేష్ కుమార్,ఎల్లంల వెంకటేశ్ యాదవ్,జిట్టా ఆశోక్ రెడ్డి,బత్తిని సుధాకర్ గౌడ్,మట్ట బాలకృష్ణగౌడ్,తదితరులు పాల్గోన్నారు.



# కేఎంసిఎల్ సహకారంతో విద్యార్థులకు నిఘంటువుల పంపిణీ




చిట్యాల, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు చిట్యాల కేఎంసిఎల్ కంపెనీ సహకారంతో ఇంగ్లీష్ తెలుగు నిఘంటువులను శని వారం చిట్యాల మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి చేతుల మీదుగా అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి ఉపాధ్యాయులు మాధవి,రాధిక తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డులో శనివారం పాల ఆంజనేయులు అనారోగ్యంతో మరణించగా ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అనంతరం ఇటీవల కాలంలో మరణించిన పాల ఉషయ్య, గండమల్ల శీను చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరు కుటుంబాలకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనేటి కృష్ణ,నాయకులు సిలువేరు శేఖర్,జిట్ట చంద్రకాంత్,ఏర్పుల పరమేష్,బొబ్బలి రామ్ రెడ్డి, దేశపాక రాజేష్,కుక్కల మోహన్, పోకల యేసు,గంట శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మనోహర్,దాసరి వెంకటేశం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

### పామనగుళ్ళ అచ్చాలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన నిధులు కేటాయించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుళ్ళ అచ్చాలు డిమాండ్ చేశారు. చిట్యాల లోని స్థానిక మేక లింగయ్య స్మారక భవనంలో శనివారం నాడు జరిగిన కల్లుగీత కార్మిక సంఘం చిట్యాల మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కి మరణించిన గాయపడిన గీత కార్మికులకు ఇచ్చే కాడ నిబంధనలు సడలించాలని కోరారు డాక్టర్ పర్యవేక్షణలో సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ప్రతి కల్లుగీత కార్మికునికి మోటార్ సైకిల్ ఉచితంగా పంపిణీ చేయాలని సేఫ్టీ మొక్కులు అందివ్వాలని డిమాండ్ చేశారు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన ప్రభుత్వ భూముల్లో తాటి ఈత చెట్ల వనాలు పెంచాలని కోరారు. మామిడి హన్మంతు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం మండల నాయకులు గునగంటి క్రిష్ణయ్య, నకిరేకంటి రాములు, ఊడుగు సత్తయ్య,జి, బిక్షపతి, పామనుగుళ్ళ వెంకన్న, మాదగోని దేవయ్య,ముద్దగోని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగుతున్న జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై మాకు పూర్తి విశ్వాసం ఉంది
- ఇది ప్రభుత్వ వ్యతిరేకమైన నిరాహార దీక్ష కాదు
- విలేఖర్లకు ఇళ్ల స్థలాలు కేటాయించడంలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా






చౌటుప్పల్, మేజర్ న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లో ప్రభుత్వ భూములను అధికారు లు సమగ్ర సర్వే ప్రకారం పరిర క్షించాలని కోరుతూ చౌటుప్పల్ మండల విలేకరులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. రెండవ రోజు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు కాంగ్రెస్ నాయకులు కుక్కల నరసింహ, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్ జర్నలిస్టులకు శనివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ పురపా లక పరిధిలోని 113,114, సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమిలో కొంతమంది భూ కబ్జాదారులు కబ్జాచేశారని, నిరుపేద జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాల నుండి జర్నలిజం నమ్ముకుని పనిచేస్తున్న జర్నలిస్టులకు ఆ భూమిలో ఇళ్ల స్థలాలను కేటాయించాలని వారు కోరారు. అనంతరం రిలే నిరాహార దీక్షలు చేస్తున్న జర్నలిస్టులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చౌటుప్పల్లో గొర్రెల షెడ్డు ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా పాత్రికేయులు ప్రభుత్వ భూమిలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలూ కేటాయిస్తానని తెలియజేయడంతో విలేకరులు హర్షం వ్యక్తం చేశారు. అయిన మరుసటి రోజు కొంతమంది భూ కబ్జాదారులు 113 సర్వే నెంబర్లో అధికారులు నాటిన హద్దురాళ్ళను కూల్చివేసి కూల్చివేశారని తెలిపారు. ఎంతోకాలంగా జర్నలిజాన్ని నమ్ముకొని సేవ చేస్తున్న జర్నలిస్టులు ఎన్నో ఒడిదుడుగులను ఎదుర్కొంటూ మీడియా రంగంలో పనిచేస్తున్నామని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేని గుర్తు చేశారు. ఈ వృత్తి మీదనే ఇష్టంతో ఎంతోమంది సామాజిక సేవలో భాగంగా ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారాధిగా నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి నిరుపేదలైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ వ్యతిరేకమైన కార్యక్రమం కాదని, జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు కేటాయించడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా చేస్తున్నామని వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జర్నలిస్టులకు అనుకూలంగా ఉన్నప్పటికీ స్థానిక అధికారులు సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని విలేకరులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి న్యాయం చేస్తారని ఆయనపై మాకు పూర్తివిశ్వాసం ఉన్నదని తెలిపారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# హలో బీసీ చలో ఢిల్లీ

## బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

## చివ్వెంల మండల విద్యార్థి సంఘం అధ్యక్షులు

## పరాల సాయి యాదవ్.....



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషనుల కల్పించాలని, చివ్వెంల మండల కేంద్రంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు పరాల సాయి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 5,6 తేదీలలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పార్లమెంట్ ముట్టడి, మహా ధర్నా కార్యక్రమానికి బీసీలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని అన్నారు. దేశంలో ఏడు శాతం ఉన్న అగ్రవర్ణ కులాలలో రెండు శాతముకు మించి పేదలు లేరని, విద్యా ఉద్యోగాలలో అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించడం సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధమని తెలియజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం రిజర్వేషన్లు పోను, విద్యా, ఉద్యోగ రాజకీయ, ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో మిగతా 50 శాతం రిజర్వేషన్లు జర్నల్ కోటాలో ఆధిపత్య కులాల వారే అనుభవిస్తున్నారని, అదనంగా మరో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఏముందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 1931 నాటికి జనాభా లెక్కల ఆధారంగా బీసీలకు, విద్యా ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని దేశ జనాభా గణన లో బీసీ కుల గణన చేపట్టి విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ చారి, పరాల మహేష్, దుబాని మల్లేష్, నవీన్, సైదులు, వరుణ్, కంచర్ల శశి ప్రీతం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల అనంతరం అన్న సమాదాధన కార్యక్రమం చేపట్టిన వైష్ణవి



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః కన్స్రక్షన్స్ అధినేత బుసిరెడ్డి పాండురంగారెడ్డి- బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ నల్లగొండ జిల్లా, నాగార్జున సాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి మండలం, రాజవరం గ్రామానికి చెందిన యలకాని సైదులు శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు అంత్యక్రియలకు వచ్చి బంధువులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద కుటుంబానికి బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లప్పుడు అన్నదానం చేయడానికి సిద్దంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసిందిగా కోరడమైనది. బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది. దానాలన్నింటిలో కెల్లా అన్నదాన ఒమిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరిచేది ఒక్క అన్న దానం మాత్రమే. భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికి వున్నన్ని రోజలులు "అహంబ్రహ్మాస్మి" భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసి రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి అన్నారు. నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా డాక్టర్లకు సన్మానం

నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా డాక్టర్లు డాక్టర్ నాగిని, డాక్టర్ శృతి, డాక్టర్ సీతామహాలక్ష్మిల ను నేరేడుచర్ల లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ బట్టు మధు మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది. కరోనా కాలములో ప్రాణాలను పణంగా పెట్టి డాక్టర్లు వైద్య సేవలు చేశారని అన్నారు.



రోగులకు డాక్టర్లు చేసే వైద్య సేవలు మరువలేనివి అని, వైద్య వృత్తిలో మహిళలు రాణించడం హర్షించదగ్గ విషయమన్నారు. నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అంకితభావంతో రోగులకు వైద్య సేవలు అందిస్తున్న మహిళా డాక్టర్లను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. శ్రీవాణి స్కూల్ డెరెక్టర్ కొణతం సీతారాం రెడ్డి మాట్లాడుతూ మనుషులు ఆరోగ్యంగా జీవించాలంటే వైద్యుల అవసరం ఎంతో ఉందన్నారు. సామాన్యులకు వైద్యం అందటం లేదనది, ప్రైవేటు వైద్యంతో వారి ఆస్తులు కరిగిపోతున్నాయని అన్నారు. ప్రతి రోగికి వైద్య సేవలు అందించాలని కోరారు. సన్మాన గ్ర హీతలైన మహిళా డాక్టర్లు డా.నాగిని, డా. శృతి, డా.సీతారామలక్ష్మిలు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మమ్మల్ని సన్మానించడం గర్వంగా ఉందని, దీంతో మా భాద్యతలు మరింత పెరిగాయని అన్నారు. అందరి సహాయ, సహకారాలతో రోగులకు వైద్య సేవలు అందించడంలో ముందు వరుసలో ఉంటామన్నారు. సన్మానించినందుకు లయన్స్ క్లబ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాస్, ఎంజెఎఫ్ లయన్స్ కట్టా శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణ రెడ్డి, గుండా సత్యనారాయణ, క్లబ్ సభ్యులు రాచకొండ శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, మాతంగి సైదులు, యారవ సురేస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేఖంగా మారినది

## – పివి. శ్యాంసుందర్‌రావు



భువనగిరి, మేజర్‌న్యూస్ఃఆటో డ్రైవర్లు రోజు రోజుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కాంగ్రేస్ ప్రభుత్వం వెంటనే వారిని ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు పివి.శ్యాంసుందర్‌రావు అన్నారు. ఈ సందర్బంగా భువనగిరి బిజెపి శాఖ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గోని మాటాలాడుతు ప్రజా పాలనను తీసుకు వస్తామని ప్రజలకు నేరవేరలేని హామీలను ఇచ్చి నేడు ఇచ్చిన హామీలను నేరవేర్చలేకపోతున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం పథకంను తీసుకు వచ్చి,నేడు ఆటోవాలలకు తీవ్ర నష్టం కలిగించారని అన్నారు. అందుకు వారికి ప్రతి నెల రూ॥10వేలను ఇవ్వాలని డిమాండ్ చేసారు. అమలు కాని హామీలను ఇచ్చి నేడు అమలు చేయలేక పోతున్నారని అన్నారు. నేడు ఆటోలను ఎక్కెవారులేక ఆటోవాలలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెల్పారు. వారి కుటుంబాలు గడవలేక,పిల్లలకు ఫీజులు కట్టలేక మనోవేదన చెందుతున్నారని అన్నారు. ఆర్‌టిసి బస్‌లలో మహిళలకు జీరో టికెట్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్‌కు రిప్లేస్‌మేంట్‌గా ఎలా ఇస్తున్నారో,ఆటోలో ఎక్కె మహిళలకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమములో రాష్ట్రకార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవిందర్,జిల్లా ప్రదాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు,ఉపాధ్యక్షులు చందా మహేందర్‌గుప్తా,పిట్టల ఆశోక్,వేముల ఆశోక్, మాయ దశరధ,జనగాం నర్సింహ చారి, కొండం ఉపేందర్, రామకృష్ణ, శ్రీశైల్యం,లక్ష్మణ్,మేడి కోటేష్,పట్నం కపిల్ తదితరులు పాల్గోన్నారు.

# తనకు ఎంపి టికెట్ ఇస్తే కాంగ్రేస్ అభ్యర్దిగా గెలుపోందుతా

## – కుంభం కీర్తి రెడ్డి

భువనగిరి మేజర్ న్యూస్ ః భువనగిరి పార్లమెంట్ టికెట్ కాంగ్రేస్ పార్టి తనకు ఇస్తే యువ పారిశ్రామికవేత్తగా మరియు కేకేఆర్ ఫౌండేషన్ చైర్మన్‌గా గెలచి తను ఎమిటో నిరుపించుకుంటా నని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా రాబోయో పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా కేకేఆర్ ఫౌండేషన్



చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్‌లో తన ధరఖాస్తును సమర్పించినారు. ఈ సందర్బంగా ఆమే మాటలాడుతు ప్రజల పార్టీ కాంగ్రేస్ పార్టీ అని,పేదల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని,నేడు ప్రజలు కూడ కాంగ్రేస్ పార్టీ వైపు చూస్తున్నారని,తాను పార్లమెంట్ వ్యాప్తంగా తాను స్దాపించిన సేవా ట్రస్ట్ కేకేఆర్ ఫౌండేషన్ ద్వార పేదలకు సేవలు చేస్తానని తెల్పారు. ఈ సందర్బంగా ఈ కార్యక్రమములో పిసిసి ప్రదాన కార్యదర్శి ప్రమోద్ కుమార్,పిసిసి డెలిగెట్ సభ్యులు తంగళ్లపల్లి రవి కుమార్,మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,కాంగ్రేస్ సీనియర్ నాకయకులు పోతంశేట్టి వెంకటేశ్వర్లు,శీరిషా రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి,బొల్ల శ్రీనివాస్,పాశం సత్తిరెడ్డి,ఎండి అవేస్ చీస్తీ,చిక్కుల వెంకటేష్,షకీర్ , కొండల్ రెడ్డి,ఎండి మజహర్ తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్ధులు ఉన్నత స్దీతిలో ఉండాలి

## –మిర్యాల శ్రవణ్ కుమార్




వలిగొండ మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని పులిగిల్ల గ్రామములో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్ధులు ఎచ్ఎంగా అర్చన,డిఈవోగా,కలెక్టర్‌గాసిరి,ఎమ్మెల్యేగా రాంచర్‌గా అనువదించి చూపరులను ఆలరించారు. అనంతరం పాఠశాల ఎచ్ఎం మిర్యాల శ్రవణ్ మాటలాడుతు స్వపరిపాలన దినోత్సవంను ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషకరం అని దీనితో పాటు రాబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్ధులు భాగా వ్రాసి మంచి మార్కులతో పాస్ కాగలరని,తదనంతరం విద్యార్ధులు ఉన్నత స్దీతో చేరుకుని,అటు పాఠశాలకు ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురాగలరని కోరారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు శంకర్, రూప, జమీల బేగం,ప్రభాకర్,లక్ష్మినర్సయ్య, నాగమణీ, జయరాణి, శ్రీనివాస్,నాగేందర్ మరియు విద్యార్ధులు పాల్గోన్నారు.

## కూనూరు గ్రామములో

# యూనిటి ఎంబిఎ విద్యార్ధుల సర్వే



భువనగిరి మేజర్‌న్యూస్ఃరాయగిరి శివారులోని యూనిటి కళాశాల ఎంబిఎకు చెందిన విద్యార్ధులు మండల పరిదిలోని కూనూరు గ్రామములో శనివారం వారి విద్యలో భాగంగా వినియోగదారుల ప్రవర్తన పరిజ్ఞానం వారి నడవడిక గురించి ముందుగా తయారు చేసుకున్న ప్రశ్నపత్రంలోని ప్రశ్నలతో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో కళాశాల సెక్రటరీ ఏ ప్రభాకర్‌రెడ్డి,డైరెక్టర్ పి.గోవర్ధన్‌రెడ్డి,ప్రిన్సిపాల్ సరిత ఏ శ్రీనివాస్,ఏవో సునీత,ఎచ్ఓడి సురేష్ అధ్యాపకులు రాధా సంపత్,భరత్,నికిత,నరేందర్ మరియు విద్యార్ధులు పాల్గోన్నారు.

సూర్య



# మంత్రివర్గంలో ఎమ్మెల్యే బాలునాయక్‌కు చోటు కల్పించాలి

## పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్ యాదవ్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర మంత్రి వర్గ విస్తీర్ణంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్‌కు రాష్ట్రమంత్రివర్గ గిరిజన కోటలో మంత్రిగా చోటు కల్పించాలని పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్ యాదవ్ కోరినారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలో విలేకరులతో మాట్లాడినారు. తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతంగా దేవరకొండ నియోజకవర్గం వెనుకబడి ఉందన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా గిరిజనులే జీవిస్తూ ఉంటారని, ఇక్కడ గిరిజన మహిళలు తమ పుట్టిన బిడ్డలు నమ్ముకుని జీవిస్తున్న దాఖలాలు లేకపోలేదు అన్నారు. ఈ నియోజకవర్గం ఎస్టి రిజర్వుడ్ స్థానం కావడంతో ఈ ప్రాంతం పై ఎక్కువగా గిరిజనులు అభివృద్ధి జరగక వెనుకబాటుకు గురవుతున్నారని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సీనియర్ నాయకుడైన నేనావత్ బాలు నాయక్ మంత్రిగా ఉన్నప్పుడే దేవరకొండ ప్రాంతం అభివృద్ధి చెందడానికి దోహదపడుతుంది అన్నారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తీర్ణంలో దేవరకొండ శాసనసభ్యులు నినాదాలు నాయక్ చోటు కల్పించాలని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి ఉండాలంటే ఇక్కడి శాసన సభ్యులకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మెన్ నీలం శ్రీనివాస్ యాదవ్ కోరినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీఈసీ సభ్యులు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలను శనివారం డీఈసీ సభ్యులు వి.భానునాయక్, కె.నరేంద్రకుమార్, ఎమ్డీ ఇస్మాయిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల గురుకుల కళాశాలతో పాటు, శ్రీక్రాంతి జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి కళాశాల యాజమాన్యా లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు పరీక్షా కేంద్రాల నిర్వాహకులు, విద్యార్థుల నుంచి పరీక్షల నిర్వహణపై ఆరా తీశారు. పరిశీలన సమయంలో సీఎస్ దుండిగళ్ళ అశోక్, డీవో మర్రి పెంటయ్య, మధుసూదన్, కృష్ణ, నరేష్, ఏవో యర్రమాద గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

## ఎంపీడీవో భీమ్ సింగ్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండలంలో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించామని ఎంపీడీవో భీమ్ సింగ్ పత్రికా విలేకరులకు వెల్లడి చేసినారు. తుంగతుర్తి మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు గత రెండు రోజుల క్రితం సర్పంచుల పదవీకాలం ముగించడంతో ప్రతి రెండు గ్రామాలకు ఒక స్పెషల్ అధికారిని నియమించి పరిపాలన దక్షత చేయడం జరుగుతుంద న్నారు. ప్రతి గ్రామంలోనూ మంచినీటి సౌకర్యం పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు ప్రత్యేక అధికారులచే పంచాయతీ సెక్రెటరీ లతో 12 మంది స్పెషల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టైపిస్టు దశరథ, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

## కొంపల్లి గ్రామ ప్రజలకు

# సేవ చేయాలనే తపన నెరవేరింది

### - మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు
### - కొంపెల్లి గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు
### - గ్రామ అభివృద్ధికి జాల వెంకటేశ్వర్లు చేసిన సేవలు ఎనలేనిది : ప్రముఖ వ్యాపారవేత్త వేదిరె మేఘారెడ్డి
### - 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సర్పంచ్ పాలక వర్గానికి ఘన సన్మానం



మునుగోడు, మేజర్‌న్యూస్ : కొంపల్లి గ్రామ ప్రజలకు సేవ చేయాలనే తపన నెరవేరింది అని కొంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని కొంపెల్లి గ్రామంలో ఐదు సంవత్సరాలు పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ సర్పంచ్, పాలకవర్గాన్ని ప్రముఖ వ్యాపారవేత్త వేదిరె మేఘారెడ్డి తో పాటు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామానికి సేవ చేయడానికి నా వంతు ప్రయత్నం చేస్తానన్నారు. గ్రామ ప్రజలు మళ్లీ కూడా అవకాశం ఇస్తే కొంపల్లి గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతనన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా ప్రథమ పౌరుడిగా అందరితో కలగోలుపుగా ఉంటూ ప్రతి సమస్యను సమర్థవంతంగా పరిష్కరించానన్నారు. గ్రామ అభివృద్ధికి నా వెన్నంటి నాకు సహకారం అందించిన పంచాయతీ కార్యదర్శికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త వేదిరె మేఘారెడ్డి మాట్లాడుతూ కొంపెల్లి గ్రామ అభివృద్ధిలో జాల వెంకటేశ్వర్లు కృషి ఎనలేనిది అని కొనియాడారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో సఫలీకృతుమ య్యారన్నారు. గ్రామ అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా గ్రామపంచాయతీ సర్పంచ్ తో పాటు పాలకవర్గం కృషి స్ఫూర్తిదాయకమన్నారు. సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించుటలో వారి కృషి మరువలేనిది అన్నారు. అనంతరం 5 సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు దంపతులను, పాలక వర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోలను అందజేశారు. అనంతరం ప్రత్యేక అధికారుల పాలనలో భాగంగా గ్రామ ప్రత్యేక అధికారిగా నూతనంగా వచ్చిన మండల పంచాయతీ అధికారిణి కుంభం సుమలత రెడ్డిని పాలకవర్గం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి యాదగిరి, పంచాయతీ కార్యదర్శి ఉప్పునూతల స్వామి, ప్రముఖ వ్యాపార వేత్తలు వేదిరే విజయేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాం యాదయ్య, జాల మని, మక్కెన అప్పారావు, ఏఎన్ఎం పద్మ, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

***గరిడేపల్లి :*** పరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు సైదా నాయక్ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్‌దంపతులకు ఘనంగా చేసి మెమెంటో అందజేశారు. సర్పంచ్ ఐదు సంవత్సరాల పదవీకాలం పాఠశాలలో ఏ సమస్య ఉన్న ప్రత్యేక దృష్టి పెట్టి పాఠశాల అభివృద్ధి కొరకు పాటుపడాలని గతంలో ప్రైమరీ పాఠశాలలో సౌకర్యాలు తక్కువగా ఉన్న గ్రామ సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధతో పాఠశాలలో సమస్య లేకుండా కొంతమంది దాతలు, వారి సొంత ఖర్చులతో డ్రాయింగ్స్ స్వతంత్ర సమరయోధుల పెయింటింగ్, పాఠశాలకు ఏ సమస్య ఉన్నా కూడా తన సొంత సమస్యలాగా భావించి పాఠశాలకు అభివృద్ధికి తోడ్పడ్డారని శనివారం మాజీ సర్పంచ్ వీరం రెడ్డి, లక్ష్మీ శంబిరెడ్డిని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. అదే



విధంగా మాజీ విద్యా కమిటీ చైర్మన్ అమరారపు మరియమ్మ ను మెమెంటో అందజేసి ప్రత్యేక శాలువాతో సన్మానం చేశారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ మాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 5000 రూపాయలు జీతం ఇచ్చిన కూడా అదే పైసలు పెట్టి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం కొరకు అదే జీతంతో ఐదు సంవత్సరాలు ప్రతి నెల 5000 ఇచ్చి విద్యా వాలంటీర్ ని పెట్టి విద్యార్థుల అభివృద్ధి కొరకు పాఠశాల అభివృద్ధి కొరకు పాటుపడ్డామని అన్నారు. పదవి ఉన్నా లేకున్నా పాఠశాల అభివృద్ధి కొరకు మేము సతీసమేతంగా ఏ సమస్య ఉన్నాకూడా మా సొంత సమస్యలాగా భావించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు టి.రజిత, గ్రామ పంచాయితీ కార్యదర్శి రేణుక, అంగన్వాడి టీచర్ సుగుణ, ఆయా నరసమ్మ, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లి దండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో యాదాద్రి కొండపైకి ఆటోలు

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి కొండపైకి త్వరలో ఆటోలు పంపేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. శనివారం యాదాద్రి ఆలయం ఈవో కార్యాలయంలో ఆటోలు కొండపైకి పంపేందుకు అధికారులతో ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు, ఆలయ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో పొజిషన్ సర్టిఫికేట్ అందజేసిన బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా శనివారం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో షాపులు కోల్పోయిన బాధితులకు న్యూ బస్టాండ్ వద్ద నిర్మించిన షాపులకు పొజిషన్ సర్టిఫికేట్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి లో షాపులు కోల్పో యిన వారికి పత్రాలు ఇవ్వటం శుభపరిణామం అన్నారు. మిగిలిన వారికి తొందర్లనే పత్రాలు ఇస్తామన్నారు. షాపుల్లో మిగిలిన సౌకర్యలు ఏర్పాటు చేసి షాపులు ప్రారంభం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, ఆర్డీవో అమరేందర్, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, కౌన్సిలర్లు, ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలు నిర్వహించడంలో

# సిఐటియు పాత్ర గొప్పది

### - సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ప్రజా పోరాటాలు నిర్వహించడంలో సిఐటియు పాత్ర గొప్పదని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నటువంటి సిఐటియు ఫలితంగానే హక్కులు సాధించుకున్నామని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జి ఎంపిడిఓ బాణాల శ్రీనివాస్ కి సమ్మె నోటు అందచేసి ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మికుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి, కార్మికుల హక్కులను రక్షించుకున్నటువంటి సిఐటియు పిలుపుమేరకు రేపు 16న జరుగుతున్నటువంటి దేశవ్యాప్త సమ్మెను గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, జీపి సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాసు, మండల అధ్యక్షుడు రణపంగ నరసయ్య, మట్టయ్య, ఎల్లమ్మ, నరేష్, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

# పదవికి మాత్రమే విరమణ ప్రజాసేవకు కాదు : కిరణ్ రెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : సర్పంచ్ పదవికి మాత్రమే విరమణ అని ప్రజాసేవకు కాదని మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మొగిలిపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలకవర్గ కాలపరిమితి పూర్తయిన సందర్భంగా డైమండ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మానం సమావేశం గ్రామ పంచాయతీ కార్యదర్శి వంగపల్లి మత్స్యగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డిని, మాజీ వార్డు మెంబర్లను, మాజీ కో ఆప్షన్ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ సర్పంచ్ శశికళ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా కిరణ్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు గ్రామపంచాయతీ లోని ప్రజలకు అనేక సేవలు అందించడంతోపాటు సంక్షేమంలో అభివృద్ధిలో గ్రామపంచాయతీని ముందంజలో నిలుపుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న వార్డు మెంబర్లు అధికారులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గడిచిన ఐదేళ్లలో గ్రామంలో వెలువర్తి చెరువు నుంచి మొగిలిపాక ఊర చెరువు వరకు పైపు లైన్ ద్వారా చెరువు నింపి రైతుల పంట పొలాలకు నీరు అందించామని, గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, వీధి దీపాలు, మహిళా భవనం, క్రీడా ప్రాంగణం, లైబ్రరీ, పకృతి వనం, బతుకమ్మ ఘాట్, ముత్యాలమ్మ గుడి, మల్లన్న గుడి ఇలా చెప్పుకుంటూ పోతే చాలా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భీమనబోయిన నరసింహ యాదవ్ మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య మాజీ ఎంపీటీసీ మొగిలిపాక శ్రీలత రమేష్ మైనార్టీ నాయకులు ఎస్ కే సయ్యద్ పాష వార్డు మెంబర్లు డైమండ్ యూత్ సభ్యులు భీమన బోయిన మత్స్యగిరి, బాలు, కోఆప్షన్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

### కునూరు సాయికుమార్ గౌడ్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట డిగ్రీ కళాశాలకు చెందినటువంటి



విద్యార్థి అంతటి ప్రశాంతి అనారోగ్యంతో బాధపడుతూ వారి స్వగ్రామం వలిగొండ మండలం నాతాళ్ల గూడెం ఉంటున్నారు. విషయం తెలుసుకున్న, మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త కునూరు సాయికుమార్ గౌడ్ గ్రామానికి విచ్చేసి కుటుంబ సభ్యులకు 10 పదివేల రూపాయలు వారి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు బిఎన్ యాదవ్, ఎస్ కే మోహిన్, రాపోలు నాగరాజు అంతటి సంపత్, రాంబాబు సాయికుమార్, మణికంఠ, సంతోష్, బాలకృష్ణ, వేణు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని బోగారం గ్రామంలో గ్రామానికి చెందిన కునూరు అంజయ్య అనారోగ్యంతో బాధపడుతు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న కునూరు సాయికుమార్ గౌడ్ అంజయ్యను పరామర్శించి, 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బోగారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న భోగ చిరంజీవిని, కునూరు సాయికుమార్ గౌడ్ పరామర్శించి వారికి నెలకు సరిపడా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలోకునూరుబక్కులు,బిఎన్ యాదవ్, ఎస్ కే మోహిన్, రాపోలు నాగారాజు, అంతటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ సమానత్వంపై అవగాహన



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాల, కాలేజ్‌లోని విద్యార్థినీ, విద్యార్థులకు బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ పరిధిలోని మహిళా సాధికార కేంద్ర కోఆర్డినేటర్ చైతన్య ఆధ్వర్యంలో శనివారం లింగ సమానత్వంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సమాజంలో జరుగుతున్న సోషల్ మీడియా అనర్థాల పట్ల, పోక్సో చట్టం గురించి, బాలికలు ఏ విధంగా ట్రాప్ లో పడుతున్నారో, బాడ్, గుడ్ టచ్ లతో పాటు, ఋతుక్రమ పరిశుభ్రత, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి బాల బాలికలకు తెలియచేశారు. ఈ కార్యక్రమం ఏర్పాటు పట్ల ప్రిన్సిపాల్ ప్రమీల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సఖి టిం సభ్యులు, సుజాత, హర్షిని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కందాడి రాంరెడ్డి పార్థివదేహానికి

# నివాళులర్పించిన ఎమ్మెల్యే కుంభం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పెద్ద గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కందాడి రాంరెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా శనివారము వారి పార్థివ దేహానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, ఫకీరు మల్లారెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, కాసుల అంజయ్య, కందాడి యాదిరెడ్డి, తవిటి తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా శాంతినికేతన్ హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు




చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని శాంతినికేతన్ హైస్కూల్లో శనివారము స్వపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్యమంత్రిగా ధోటి మనోహర్, విద్యాశాఖ మంత్రిగా సమీద్దీన్, హెూంశాఖ మంత్రిగా సిరి, ప్రిన్సిపాల్‌గా శిరీష, ఎమ్మెల్యేగా శ్రీవాణి, అక్బర్, ఎంపీగా హేమ తమ బాధ్యతలు నిర్వహించారు. స్వపరిపాల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా చక్కగా విధులు నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ బి.శ్రీనివాస్ అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పలువులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా దోటి మనోహర్ ఐదు కారులతో కాన్వాయ్ నిర్వహించారు. అత్యంత భద్రత నడుమ గన్‌మెన్‌లతో స్కూల్‌లోకి ప్రవేశించారు. స్కూల్ అధ్యాపకులు,.స్కూల్ విద్యార్థులు, స్కూల్ సిబ్బంది, పలువురు ఎదురెల్లి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు, అధికారులకు పలువురికి బోకేలు ఇచ్చి స్వాగతం పలికారు.

# వైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన ఎస్ఐకి సన్మానం



వలిగొండ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వలిగొండ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన డి మహేందర్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మం డల అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, గజ్జెల అమరేందర్, దోగిపర్తి సంతోష్, బెలిండా శ్రీనివాస్, అపిశెట్టి సంతోష్, గజ్జెల శ్రీధర్, చీకటిమల్ల హరిబాబు, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరిలో

# గులాబీ జెండా ఎగురవేస్తాం

### జిట్ట బాలకృష్ణారెడ్డి

వలిగొండ, మేజర్‌న్యూస్ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరిలో గులాబీ జెండాను ఎగురవేస్తామని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు శనివారం ఆయన వలిగొండ మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆయన మిత్రుడు హైకోర్టు న్యాయవాది బద్దం నరసింహారెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం ఆయన వలిగొండలో కొద్దిసేపు విలేకరులతో మాట్లాడారు రాష్ట్రంలో అత్యధిక పార్లమెంటు స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అందులో భాగంగానే భువనగిరి పార్లమెంటు సీటును కూడా బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ఆయన అన్నారు. అదేవిధంగా మళ్లీ తెలంగాణ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు పట్టం కడతారని ఆయన స్పష్టం చేశారు అదేవిధంగా భువనగిరి పార్లమెంట్ పరిధిలో అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన కలిసికట్టుగా పనిచేసే ఈ సీటును గెలుచుకుంటామని బాలకృష్ణారెడ్డి అన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

## మేడ సైదులు



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ నియోజకవర్గం లోని పట్టభద్రులు ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాలో గ్రాడ్యుయేట్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని కాంగ్రె స్ పార్టీ యువజన కాంగ్రెస్ నాయకులు మేడ సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఫిబ్రవరి 6 వరకు అన్లైన్ లో చేసుకొని మండల తాసిల్దార్ ఆఫీస్ లో ఇవ్వాలని గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు కూడా అప్లై చేసుకోవాలని గత ప్రభుత్వం చేసినటువంటి ఎమ్మెల్సీ ఓట్లను అనర్హులు కూడా ఓటు చేయడం వల్లనే మళ్లీ చేసుకోవాల్సి వ చ్చిందని ఫామ్ 18, డిగ్రీ సర్టిఫికేట్, ఓటర్ కార్డు, ఆధార్ కార్డు జీరాక్స్ లపై గెజిటెడ్ ఆఫీసర్ తో అటెస్టేషన్ చేయించి బిఎల్ఓకు ఇవ్వచ్చని ఇప్పటికి చాలా తక్కువ దరఖాస్తులు వచ్చాయని అర్హులైన ప్రతి ఒక్కరు అప్లై చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.



**చింతపల్లి :** నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎం ఎల్‌సి ఎన్నికలు త్వరలో ఉన్నందున దేవరకొండ నియోజకవర్గం పరిధి లోని పట్టభద్రుల ఓటర కు ఫిబ్రవరి 6 తారీకు చివరి తేదీ అయినందున అర్హులైన పట్టభద్రులు కావలసిన పత్రాలు డిగ్రీ సర్టిఫికేట్. ఆధార్ కార్డు. ఓటర్ ఐడి కార్డు. పాస్పోటోతో కలిపి. ఫారం 18 ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసి గెజిటెడ్ అధికారులతో అటెస్టేషన్ చేయించి తాసిల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు అందజేయాలి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలి. నిరుద్యోగుల పక్షాన పని చేసే నిజాయితీగల వ్యక్తిని ఎన్నుకోవాలని చింతపల్లి ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ ఓటర్స్ కు విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగస్తులను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్

### టిఎస్‌యుటిఎఫ్ ఎఫ్‌డబ్ల్యూఎఫ్ అనుముల మండల కన్వీనర్ మద్దెల ప్రసాద్

### ఆదాయ పన్నుల వెసులుబాటు కల్పిస్తే ఉద్యోగులు అత్యధిక రెట్టింపుతో విధులను నిర్వర్తిస్తారు



హాలియా, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వేతన జీవులకు నిరాశజనకంగా ఉంది. ఇప్పుడున్న ప్రభు త్వం గత ఎనిమిది సంవత్సరాల నుండి ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయపన్నుల స్లాబ్ రేటును ఏమాత్రం తగ్గించ కుండా. 2023 -24 ఆర్థిక సంవ త్సరంలో కార్పొరేట్ సంస్థలకు మాత్రమే 30 శాతం ఉన్న స్లాబ్ రేటును 22 శాతానికి తగ్గించి వారికి మాత్రమే వెసులుబాటు కల్పిస్తూ, ఉన్నవారినే ఇంకా ఉన్నత స్థితిలో ఉంచేటందుకు ప్రయత్నం చేస్తుంది. ఇప్పుడున్న ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కాకుండా ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగస్తులకు ఆదాయ పన్నులో వెసులుబాటు కల్పిస్తే ఇంకా ఉద్యోగులు అత్యధిక రెట్టింపుతో తమ విధులను నిర్వర్తిస్తారు. ఇటువంటి ప్రభుత్వాలకు రాబోయే రోజు ల్లో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని మద్దెల ప్రసాద్ టిఎస్‌యుటిఎఫ్ ఎఫ్‌డబ్ల్యూఎఫ్ అనుముల మండల కన్వీనర్ అన్నారు.

### జనహృదయనేతగా

# భీమిడి శంకరాజీ చిరస్మరణీయం...!

- కాంగ్రెస్ నేతగా భీమిడి శంకరాజీ ఇప్పటికి జనం గుండెల్లో...
- కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా గుర్తింపు
- తండ్రి అడుగుజాడల్లో భీమిడి ప్రదీప్ జీ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : భౌతికంగా దూరం అయినా జనం గుండెల్లో భద్రంగా ఉంటారు కొందరు.. అలాంటి వారే భీమిడి శంకరాజీ..తన జీవిత పర్యంతం ప్రజల కోసం పనిచేసి ప్రజల్లోనే జీవించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ అడుగు జాడల్లో నడిచారు.. నమ్మిన సింద్ధాంతం కోసం కట్టుబడి పనిచేశారు. తను ఎంచుకున్న బాటలో కష్టాలు ఎన్ని వచ్చినా తట్టుకుని నిలబడే ధైర్యాన్ని తన తండ్రి మల్లాజీ నుండి అలవర్చుకున్నారు. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం స్వాముల వారి లింగోటం గ్రామాభివృద్ధికి శంకరాజీ కుటుంబం అవిరళంగా కృషి చేసింది. వందలాది ఎకరాల భూస్వాములు అయినా ప్రజల పట్ల ఎప్పుడు ఆహంకారాన్ని చూపలేదు. పైగా గ్రామ కోసం, గ్రామ ప్రజల కోసం ఆ కుటుంబీకులు పనిచేశారు. అందుకే వారి కుటుంబానికి గ్రామ ప్రజలు అంతులేని ఆదరాభిమానాలు చూపిస్తారు. తమ కోసం పనిచేసిన నాయకుని కుటుంబం గురించి నేటికీ గొప్పగా చెప్పకుంటారు.

***- ఇంకా జనం గుండెల్లోనే...***

అటువంటి శంకరాజీ నేడు తన గ్రామాన్ని కుటుంబ సభ్యులను, మిత్రులను శాశ్వతంగా వదలి వెళ్లారు. నేటికి నాలుగేళ్లు అవుతున్నా ఇంకా జనం సమస్యలపై పోరాడుతూనే ఉన్నట్లు ఉంటుందని ఆయన గురించి తెల్సినవారు చెప్తారు. ఆయన ఇంకా తమ జనాల గుండెల్లోనే ఉన్నారని ఆ ఊరి ప్రజలు గొప్పగా చెప్పుకుంటారు. ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయాల్లోనే తనదైన ముద్ర వేసుకున్న నాయకుడు శంకరాజీ. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకునిగా పార్టీ పెద్దల మనన్నలు పొందారు. ఉప్పునూతు పురుషోత్తంరెడ్డి, చకిలం శ్రీనివాసరావులు చాలా సందర్భాల్లో శంకరాజీ పోరాట పటిమను, కాంగ్రెస్ పార్టీపట్ల ఆయనకున్న అంకిత భావం గురించి గొప్పగా చెప్పేవారని గ్రామ ప్రజలు తెలుపుతారు. నాటి తరం నాయకుల ఆలోచనల ప్రభావం శంకరాజీ పై బలంగా ఉండేది. అన్నింటి కంటే తన తండ్రి మల్లాజీ ఆలోచన, కార్యాచరణ ఈయనపై మరింత ప్రభావం చూపించిందని కుటుంబ సభ్యులు తెలుపుతారు.

***- రాజకీయ రంగంలో తనదైన ముద్ర***

శంకరాజీ ఏ పనిచేసినా తనదైన ముద్ర అందులో ఉండి తీరాల్సిందే. 1980-84 మధ్య తన తల్లి భీమిడి నర్సమ్మను నల్లగొండ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులుగా గెలిపంచుకున్నారు. ఈ విజయంలో తన గ్రామ ప్రజల ఐక్యత మరువలేనిదని శంకరాజి చెప్పేవారని ప్రజలు గుర్తు చేసుకుంటారు.గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ఉన్నాననిఅందరి కంటే ముందు వరుసలో ఉండేవారు.ప్రజా సమస్యలపై ఆయన చేసిన ధర్నాలు, రాస్తారోకోలకు లెక్కే లేదు. 2000 సంవత్సరంలో గ్రామ సర్పంచ్‌గా గెలిచారు. అప్పటి నుండి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. నీళ్ల ట్యాంకుల ఏర్పాటు,లింక్ రోడ్లు, పేద వారికి గృహాల ఏర్పాటు వంటి విషయాల్లో ఆయన చాలా చొవర తీసుకున్నారు. ఈ పనులన్నీ చేసి ప్రజల మనన్నలు పొందారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అవిశ్రాంతంగా శ్రమించారు. రాజీవ్ స్మారక భవన నిర్మాణం కోసం తీవ్రంగా శ్రమించారు. తాను బతికున్నంత కాలం శంకరాజీ ప్రజల బాగు కోసం పరితపించారు. ఆయన భౌతికంగా దూరం అయినా ఇంకా తమ జీవితాల్లో సజీవంగా శంకరాజీ ఉన్నారని గ్రామస్తులు ఆయన నాలుగవ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళ్లు అర్పిస్తున్నారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ఆయన కుమారుడు ప్రదీప్ జీ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. తండ్రి శంకరాజీ మార్గంలో తాను నడుస్తానని,తన తండ్రి చరిత్రలో ఓ పేజీ లిఖించుకున్నారని, ఆయన వారసునిగా జనంకోసం పనిచేస్తానని ప్రదీప్ జీ సవినంగా ప్రజలకు హామీనిస్తున్నారు.

# ఉద్యోగులకు ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడం విచారకరం

### టీజీయూఎస్ జిల్లా అధ్యక్షుడు బాణోతు రామానాయక్



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : కేంద్ర బడ్జెట్ ఉద్యోగులను నిరాశపరచిందని టీజీయూఎస్ జిల్లా అధ్యక్షుడు బాణోతు రామానాయక్ అన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి ప్రోత్సాహకాలు లేకపోవడంతో అసం తృప్తితో ఉన్నారన్నారు. మధ్య తరగతి ప్రజల్లో కొనుగోలు కొనుగోలు శక్తిని పెంచేందుకు ఆదాయపు పన్ను పరిమితి పెంచాలన్నారు.

# అల్వాలపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, ఉపాధ్యక్షుడు సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో అల్వాలపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బదిరిశెట్టి వెంకటనారాయణ, ఉపాధ్యక్షులుగా బండారు శ్రీను, శనగల సత్యనారాయణ, ముల్లంగి సామ్రాజ్యం, ప్రధాన కార్యదర్శిగా మద్దెల జ్యోతి, కోశాధికారి ఊదర సైదులు, మద్దెల వీరబాబులతో కమిటీ ఎన్నుకున్నారు.



### శాంతినగర్, రెడ్లకుంట గ్రామాలకు

# లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు మంజూరు

### మంత్రి ఉత్తమ్ చొరవ



కోదాడ, మేజర్‌న్యూస్ : మంత్రి ఉత్తమ్ ప్రత్యేక చొరవ తీసుకొని నియోజకవర్గంలోని శాంతినగర్, రెడ్లకుంట గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మంజూరు చేయించారు. విషయం తెలుసుకున్న పరిసర గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శాంతినగర్ దగ్గర పాలేరు వాగుకు కుడి వైపున రూ.5.30 కోట్లతో ఉత్తమ్ పద్మావతి స్కీం మంజూరు చేయించారు. రెడ్లకుంట దగ్గర పాలేరు వాగుకు కుడి వైపున రెడ్లకుంట స్కీం రూ.47.64 కోట్లతో మంజూరు చేయించారు. ఉత్తమ్ పద్మావతి స్కీం క్రింద కొత్తగూడెం మేజర్ యొక్క చివరి భూములు 5 వేల ఎకరాలకు సాగునీటి వసతి లభిస్తుంది. దీనితో అనంతగిరి, కోదాడ మండలాల్లోని గోండ్రియాల, కొత్తగూడెం, బొజ్జగూడెంతండ, మొగలాయికోట, శాంతినగర్, తమ్మరబండపాలెం, తిరుఅన్నారం, చిమిర్యాల, లక్కారం, నల్లబండగూడెం గ్రామాల రైతులకు ప్రయోజనం కలుగుతుంది.

# గవర్నర్‌ను కలసిన మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని తెలంగాణ రాజ్‌భవనంలో భువనగిరి పార్లమెంట్ మాజీ బూర నర్సయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలసినారు. పూలబుకెతో సన్మానించారు.

# క్యాన్సర్ పై అవగాహన సదస్సు




నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ః ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండలో శనివారం క్యాన్సర్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్యాన్సర్ నిపుణులు డాక్టర్ ఎం. సందీప్ గౌడ్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో అవగాహ న కల్పించడం జరిగింది. ముఖ్యంగా స్త్రీలలో వచ్చే సర్వికల్, బ్రెస్ట్ క్యాన్సర్లపై జాగ్రత్తలు, సూచనలు వాటి యొక్క లక్షణాల గురించి వివరించడం జరిగింది. ప్రథమ స్థాయిలోనే ఈ క్యాన్సర్ మహమ్మారిని గుర్తించినట్లయితే తగిన చికిత్స తీసుకోవడం ద్వారా నయం చేసుకోవచ్చని తెలిపారు. డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో మంచి అలవాట్లను చేసుకొని తద్వారా ఎలాంటి రోగాల బారిన పడకుండా విద్యార్థులు ఉండాలని కోరారు. అలాగే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నల్లగొండ అధ్యక్షురాలు డాక్టర్ అనిత మాట్లాడుతూ విద్యార్థులకు మంచి ఆహార అలవాట్లు, సరైన వ్యాయామం, తగిన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. తద్వారా ఎలాంటి రోగాలైనా రాకుండా చేసుకోవచ్చని తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ విశ్వజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు గైనిక్ ప్రాబ్లమ్స్ గురించి, స్త్రీలకు వచ్చే ఇతర వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గన్ శ్యామ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించినందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నల్లగొండ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డా.ఎ.వి. శ్రీనివాసరావు, సీనియర్ ఐఎంఎ డాక్టర్ నల్లగొండ గ్రంథాలయ శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ సుంకరి రాజారామ్, జువాలజీ శాస్త్ర విభాగ అధ్యక్షుడు డాక్టర్ నరేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, దేవవాని, అధ్యాపకులు స్వామి, మంజుల, జ్యోతి, అరుణ, అపర్ణ, వనజ, మిస్కిన్ పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం



యాదాద్రి భువనగిరి, మేజర్ న్యూస్ ః భువనగిరి పట్టణానికి చెందిన ఎంగిలి లక్ష్మణ్ తల్లి పద్మ రోడ్డు యాక్సిడెంట్‌లో కాలుకు దెబ్బ తగలడం జరిగింది. విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ బిజెపి పూర్వ అభ్యర్థి పి.వి. శ్యామ్ సుందర్ రావు పరామర్శించి 20,000 రూపాయల నర్ల నర్సింగ్ రావు చేతుల మీదుగా వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

# యాదాద్రి కొండపైన పర్యటించిన ప్రభుత్వ విప్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం ఉదయం దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ఆవరణలో పర్యటించారు. కొండపైన భక్తులకు కావాల్సిన మౌలిక సౌకర్యాలల్లో ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిసి కొండపైన ధర్మ దర్శనం క్యూలైన్లలో, ప్రసాద విక్రయశాల, కొండపైన బస్టాండ్ పరిసర ప్రాంతాలలో పర్యటించి పలు విషయాలు తెలుసుకోవడం జరిగింది. ఈ పర్యటనలో గత ప్రభుత్వం యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణ పనులు చేపట్టగా అవి ఒక ప్రణాళిక ప్రకారం లేవన్నారు. దీని ధ్వారా భక్తులు ఇబ్బందులకు గురిఅవుతున్నారని, ప్రధానంగా భక్తులు స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టాలి అంటే కొబ్బరికాయలు కొట్టే స్థలం లేదన్నారు. ఈ సందర్భంగా కొబ్బరి కాయలు కొట్టడానికి స్థలం ఏర్పాటు చేయాలని, మెట్ల దారిలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా షెడ్డు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మూత్రశాలాలను పెంచి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, త్రాగు నీటి సమస్య పరిష్కారం చేయాలని, అదేవిధంగా భక్తులు నిద్రచేయడం కోసం డార్మెంటరీ హాల్ కోసం స్థలం పరిశీలించారు. దీంతో పాటు పుష్కరిణిలో నీరు ఉండేలా చూడాలని తెలిపారు. ముఖ్యంగా శానిటేషన్ పనులు సరిగ్గా చేయాలని పరిశీలినలో అధికారులును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం. రామకృష్ణారావు, డిఇఓ దోర్బల భాస్కర్ శర్మ, ఏఈఓ రఘు, మైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్, అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

## ఎమ్మెల్యే కుంభం

వలిగొండ, మేజర్‌న్యూస్ : విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోని మోడల్ స్కూల్లో పదవ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగి తల్లిదండ్రులకు గురువులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్పొరేట్ స్థాయిని మించి విద్యార్థులకు అన్ని వసతులతో కలిసిన నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ఏకైక లక్ష్యమని అన్నారు. 300 మీటర్ల వరకు సిసి రోడ్డు మంజూరు చేయిస్తానని అన్నారు పాఠశాలకు కావలసిన మౌలిక వసతులను కల్పిస్తానని చదువులతోపాటు విద్యార్థులకు ఆటలు కూడా ఎంతో అవసరమని మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేసుకుందామని వారు అన్నారు అనంతరం మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి ఎంపీటీసీ పల్లెర్ల భాగ్యమ్మ రాజు స్థానిక ఎస్సై డి మహేందర్ లాల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి రాము జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మికాంత్ మాజీ సర్పంచ్ రాచకొండ బచ్చయ్య రమేష్ ఐలయ్య అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ఎరువుల దుకాణాలు తనిఖీ

## నిబంధనల అతిక్రమిస్తే కఠిన చర్యలు

## దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు శ్రీలక్ష్మి




చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఎరువుల దుకాణాల విక్రయదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శుక్రవారం చింతపల్లి మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారితో కలిసి ఎరువుల దుకాణాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా దేవరకొండ ఏడిఏ లక్ష్మీ మాట్లాడుతూ రైతులకు ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని, అలాగే పురుగుమందులను ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఎమ్మార్పీకి మించి అధిక ధరలు వసూలు చేస్తే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, దుకాణాలను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎరువుల అమ్మకపు వివరాలను రికార్డుల్లో ప్రతిరోజు పొందుపరచాలని సూచించడం జరిగింది. అలాగే రైతులను ఉద్దేశించి యాసంగిలో వేసిన పంటల వివరాలను సర్వేనెంబర్ వారీగా వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన, శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 22,22,139. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్న జస్టిస్ కె. శరత్ హైకోర్టు జడ్జి తెలంగాణ వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఈవో ఎం. రామకృష్ణారావు లడ్డు ప్రసాదం అందజేశారు.



